తొందరపాటు ఏ మాత్రమూ లేకుండా విధానంగా ఆలోచించి ఈ విధానంలో సంస్కరణలను ప్రవేశపెట్టాలి! ఏ పద్ధతిని, అనుసరించినా లక్ష్యం మాత్రం ఒక్కటే కావాలి! విశ్వ విద్యాలయాల ఉపాధ్యక్షులుగా ప్రతిభా సంపన్నులు, పరిపాలనా దక్షులు, అధ్యాపకులకు విద్యార్థులకు తగు స్ఫూర్తి నిచ్చి మార్గదర్శకత్వం వహించగల ఆదర్శప్రాయులూ నియమించబడాలి. ఆ పదవి అల్పమైన వివాదాలకు అతీతంగా ఉండాలి. దేశంలోను, రాష్ట్రాలలోను కాలక్రమేణా సంభవించే రాజకీయ పరిణామాల ప్రభావం ఆ పదవి మీద స్వంతమాత్రమూ పడకూడదు. విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వాలు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్—అన్నీ కలసి సమష్టిగా విశ్వవిద్యాలయాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసే ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొనవలాలి. విశ్వవిద్యాలయాలు పవిత్ర విద్యాలయాలుగా రూపొందాలే కాని క్షుద్రమైన రాజకీయ వైషమ్యాలకు వివాదాలకు అలవాలం కాకూడదు.

—మధిర భానుమూర్తి.

యుద్ధకాండ

(యామినీజాల పద్మనాభస్వామి)

73 వ సర్గ

ప్రద్వారయత్యేష హి రాక్షసేంద్రః
సర్వాదిక స్సాయక వృష్టి జాలైః
ఏ తత్పదృ సర్వం పతితా గ్రశూరం
న భ్రాజతే వానర రాజ సైన్యమ్

ఆశ్చర్యంగా ఉంది చూడు. ఎక్కడ చూచినా ఆ రాక్షస బాణ వర్షమే. తేరి చూడరాని మహావీరులు ముందున్న వానర సైన్యం ఆ బాణవర్షానికి నొచ్చి ఎలా పడిపోయిందో!

అవాంతు దృష్ట్వా పతితే వినష్టే
నివృత్త యుద్ధే గతరోషహర్షే
ద్రుతం ప్రవేక్ష్యత్యమరారివాసం
అసౌ సమాపాద్య రణాగ్రలక్ష్మీమ్

మన మిద్దరం యుద్ధం చెయ్యలేక మొద్దుబారి క్రోధవిహీనులై పడి ఉండడం చూసి జయించామనే సంతోషముతో యింద్రజిత్తు లంకకి వెళ్ళిపోతాడింక.....

తతస్తుతా వింద్రజిదప్రధృష్యౌ
ప్రభూవతు స్త్రత్ర తదా విశస్తే
సచాపితౌ తత్ర విదర్శయిత్వా
సనాద హర్షాద్యుధి రాక్షసేంద్రః

అలాగూ రెండు మాటలని రాముడు ఊరుకున్నాడు. అంత ఇంద్రజిత్తు పడగళ్ళ పాములాగా బాణాలు తుప్పించి ఆ అన్నదమలకు కూడా బాధ కలిగించి జయించామనే అనందముతో అట్టహాసం చేశాడు.....

తత స్తదా వానర సైన్యమేవం
రామం చ సంఖ్యే సహ లక్ష్మణేన
విషాదయిత్వా సహసా వినేశ
పురీం దశ గ్రీవ భుజాభిగుప్తామ్

అలాగూ వానర సైన్యాన్ని రామలక్ష్మణులను అనివార్య అంప వాన కురిసి నొప్పించి ఇంద్రజిత్తు లంకకి వెళ్ళిపోయాడు

ఇది 73_వర్గ

[సశేషం]

డాక్టర్ కబుర్లు

కళ్ళలో శుక్లాలు(పొరలు)-2

కళ్ళలో శుక్లాలేర్పడటానికి కారణాలు స్పష్టంగా తెలుగొనబడలేదనే వయస్సు మీరిన వారిలో ఏర్పడే శుక్లాలు భవుతిక లేసాయనిక సమస్యల చర్యల ద్వారా రాగల అవకాశం ఉంటుందనీ గత వారం వ్యాసంలో తెలుసుకున్నాం.

ఈ వారం కాటరాక్ట్ (శుక్లాలు) లను కురించి మరికొన్ని విషయాలు పరిశీలిద్దాం!

కాటరాక్ట్‌తోటిన పిల్లలకి కూడా ఉండవచ్చును. 40—50 సం.ల వయస్సువారికి గాని, వయస్సు మీరిన వారికి గాని ఇవి ఏర్పడే అవకాశం ఉంటుంది. కంటిలోని కటకాన్నంతా ఈ శుక్లాలు ఆక్రమించుకుంటే కాటరాక్ట్ పుదిరిందనీ, కొంత మేరకు మాత్రమే శుక్లాలు ఉన్నప్పుడు పుదర లేదనీ, వైద్యులు వ్యవహరిస్తారు.

మెచూర్, ఇమ్మెచూర్ అని, పుదర అన్నీ పుదరక పోవటాన్ని గురించేవిధముగా వైద్యులు వ్యవహరించటం జరుగుతుంది.

పుట్టుకతోవచ్చే శుక్లాలు

శుక్లాలు పుట్టుకతో గాని, పుట్టిన సం.లో పల గాని, కొందరికి శుక్లాలేర్పడ వచ్చును. ఇలా జరిగితే ఆ శుక్లాలను కంజెనిటల్ కేటరాక్ట్ లేక కమెల్టర్ కేటరాక్ట్ అని అంటారు. ఈ రకం కేటరాక్ట్‌లో కంటి కటకాల మధ్య భాగం తెల్లగాను,అంచులు మామూలుగాను ఉంటుంది. ఈ విధమైన శుక్లాలు రెండు కళ్ళలోను రావడం సహజం.

తల్లి గర్భంలో ఉన్నప్పుడు కేల్షియం తక్కువైతే ఇలా రావచ్చని కొందరి అభిప్రాయం. వంశ పారంపర్యంగా ఈ లోపం వస్తుందని మరొక అంచనా.

వయస్సు మీరిన వారిలో వచ్చేశుక్లాలు

అరవై అయిదు,డెబ్బయి ఏళ్ళవయస్సులో వున్న వారిలో 90 శాతం మందికి కొంత వరకైనా కాటరాక్ట్ ఉంటుందని ఒక అంచనా. వయస్సు మీరిన వారిలో ఏర్పడే శుక్లాలు రెండు విధాలుగా ఉంటాయి. కొందరికి మధ్య భాగంలో తెల్లగానూ చివర మామూలుగాను ఉండటం మరి కొందరికి మధ్య భాగం కొంత వరకు మామూలుగాను అంచుల నుంచి సైకిల్ చక్రాల కడ్డీల లాగా తెల్లని గీతలు మధ్య భాగానికి పొచ్చుకు వస్తున్నట్టు గాను ఉంటుంది.

నేత్ర వైద్యులు కళ్ళను, శుక్లాలను పరీక్ష చేసి ఇవి ముదిరినయో లేవో అని తేల్చి చెప్పటం జరుగుతుంది. ముదర నప్పుడు అంచులలో గాని, మధ్యభాగంలో గాని "తెల్లదనం" ఉండదు. కొందరికి ఈ శుక్లాలు అతిగా ముదిరి పోవటం జరుగుతుంది. అటువంటి వారికి మరికొన్ని ఆదనపు అవాంతరాలు ఏర్పడతాయి.

కాటరాక్ట్ (శుక్లాలు)ఉన్న వారిలో కనబడే లక్షణాలు

చూపు మందగిస్తూ రావటం ప్రథమ లక్షణం. కళ్ళ (కటకాల) మధ్య భాగంలో తెల్లదనం ఉన్నప్పుడు తక్కువ కాంతిలో కళ్ళు బాగా కనబడతాయి.

వస్తువులను చూసే టప్పుడు వాటిలోపలి ఒక భాగం కనబడక పోవటం, వస్తువుల చుట్టూ ఏదో వింత వెలుగు లేక కాంతి ఉన్నట్టుండటం శుక్లాలు ఉన్నవారిలోకనబడే లక్షణాలు.

చికిత్స

శుక్లాలను కరగించటానికి మందులేవీ లేవు. నేత్ర వైద్యులు కళ్ళని పరీక్షించి శుక్లాలు ముదిరాయని తెలుసుకొని శస్త్ర చికిత్స ద్వారా తీసి వేస్తారు. తర్వాత కళ్ళ కోడు విధిగా వాడవలసిఉంటుంది. కొందరు వైద్యులమని చెప్పుకొంటూ గ్రామాలలో తిరుగుతూ ఉంటారు. వారివద్ద ఏ విధమైన చికిత్సా చేయించుకోకూడదు. కాటరాక్ట్ ఆపరేషన్ శిబిరాలలో కన్నా అన్ని వసతులూ ఉన్న ఆస్పత్రులలో ఆపరేషన్ చేయించుకోవటం శ్రేయస్కరం అని కొందరు నిపుణుల అభిప్రాయం. చాలా మందికి ఒకే రోజున ఆపరేషన్ చేయటం వల్ల పరిశుభ్రత గమనించని తగ్గి పోతాయనుకోవటమే ఈ అభిప్రాయానికి మూల కారణం.

—డా. కె. వెంకటేశ్వరరావు

ఆయుర్వేద సుభాషితాలు

(గత సంచిక తరువాయి)

రసమిం గడుపంయిజ్ఞాం
గోమూత్రేణ: శ్మశూర:
పర్యాప్తం శ్లేష్మదం హంతి
తద్రక్షు కుష్ఠం విషేతః
(చక్రదత్తము)

పసుపును పెల్లంలో కలిపి గోమూత్రంలో తీసుకొని త్రాగితే ఒక సంవత్సరంలోపల బోదకాలు నశిస్తుంది. కుష్ఠురోగం కూడా తగ్గుతుంది.

పత్రతాంబూల పత్రాణాం
తిక్తంతత్ప్రేవ వారిణా
తంపృష్టం లవణోపేతం
సేవితం శ్లేష్మదం హరేత్
(భావ ప్రకాశము)

వీడు తమలపాకులను నూరి కొంచెం ఉప్పును వేసి నీళ్ళలో కలిపి త్రాగినచో బోదకాలు నశిస్తుంది.

ధుతూ రైరండ నిర్గుండీ—
పర్వాభా శ్రగుపర్వపై:
ప్రలేపః శ్లేష్మదం హంతి
చిరోత్థమపి దారుణమ్
(భావప్రకాశము)

ఉమ్మెత్తాకు, ఆముదపాకులు, వావిలాకు, గలిజేరాకు, మునగపట్ట, అవాలు వీటిని నూరి పట్టువేసిన చాల కాలముగనుండు బోదకాలు గూడా నశించును.

వీటిని ఒక దానితోగానీ, రెండింటితోగానీ మూడింటితోగానీ నాలుగింటితోగానీ ఐదింటితోగాని పట్టు వేయవచ్చును.

(సశేషం.)

—ఆయుర్వేద రోమణి
రాజరాజేశ్వర శర్మ, విజయవాడ

రకరకాల కట్టెల పొయ్యిలు

లేఖలు

గత నాలుగేళ్ళుగా సాంకేతికవిజ్ఞానం ద్వారా గ్రామీణజాతివృద్ధి పథకం చేపట్టి గ్రామీణ ప్రజలకు 'శక్తి' యొక్క ప్రత్యామ్నాయాన్ని అందించటానికి ప్రచారం చేస్తూ తణుకు శ్రీ ముళ్ళపూడివెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నిక్ కళాశాల 'కమ్యూనిటీ పాలిటెక్నిక్ సెల్'కృతకృత్యురాలైంది.

ఇందులో ఒక భాగంగా కట్టెల పొయ్యి రూపొందించారు. యీ కట్టెల స్టౌ తయారుచేయడానికి కేవలం రు.40 మాత్రమే ఖర్చు అవుతుందని మిగిలిన సంప్రదాయపు పొయ్యిలకన్నా యీ స్టౌ తక్కువ ఇంధనంతో ఎక్కువ వేడిని సృష్టిస్తుందని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు కమ్యూనిటీ పాలిటెక్నిక్ సెల్ కోఆర్డినేటర్ శ్రీ జి. దలపతిరావు వివరించారు.

ఈ 'స్టౌ'ను గ్రామీణులు తయారు చేసుకో వచ్చని, తాము ప్రయోగాత్మకంగా యీ 'స్టౌ' వలనకలిగే లాభాలను ప్రత్యక్షంగా గ్రామీణులకు గ్రామాలకు తీసుకెళ్ళి చూపెడుతున్నారు. తక్కువ సమయంలో ఈ 'స్టౌ'పై పదార్థాలు తయారు చేసుకోవచ్చని కట్టెలు ఆదా సమయము ఆదా చేసుకోవచ్చు. యీ స్టౌ సందుండే వెలువలి కవచము అగ్ని ప్రమాదాలనుండి కాపాడుతుంది.

యిది ఇలావుండగా తణుకు అసోసియేటెడ్ ఇంజనీరింగ్ కంపెనీతయారు చేస్తున్న, ప్రభుత్వం ఆమోదించిన "కట్టెల మండించేస్టవ్"ఎ.పి.ఐ.యల్. అనే ప్రభుత్వ సంస్థ వగం ధర నష్టపడి పేదపై గ్రామీణ వినియోగ దారులకు అందించగలుగుతోంది. 70రూపాయలు తయారీ ధర కాగా 35 రూపాయలకు ఏపిఐ సంస్థ ప్రభుత్వ సబ్సిడీకి అందచేస్తోంది. మామూలు సాంప్రదాయపు పొయ్యి కన్నా సగం కట్టెలు ఈ పొయ్యివల్ల అదా అవుతాయి. పొగ పారనందున పొగవల్ల వచ్చే కంటి జబ్బులు ప్రీలకు రావని తెలుస్తోంది.

పైరెండు నివ్‌లు గ్రామీణప్రజలకు మిక్కిలి వుపయోగంగా వుంటాయని వినియోగదారులు తెలియ చేస్తున్నారు.

—వరిగొండ వాగేశ్వరరావు

వివిధ "స్టౌల" ప్రయోగం ద్వారా తమ "స్టౌ" ప్రయోజనకారియని గ్రామస్థులకు విరూపించేందుకు కృషిచేస్తున్న పాలిటెక్నిక్ సెల్ ప్రయోగ దృశ్యాన్ని చూడవచ్చు.
తణుకు కమ్యూనిటీ పాలిటెక్నిక్ కళాశాల రూపొందించిన "స్టౌ"

బారతీయ గ్రామీణ పునర్నిర్మాణ కార్యక్రమాలు

చిత్తూరు, మే 27 : ఫిలిప్పీన్స్‌లోని అంతర్జాతీయ గ్రామీణ పునర్నిర్మాణ సంస్థ అధ్యక్షులు డాక్టర్ జె. ఎం. ఫ్లెవియర్, ఎం. డి. యీ నెల 18న చిత్తూరు జిల్లా కుప్పం తాలూకా విజలాపురం ఫార్మ్‌లోని భారతీయ గ్రామీణ పునర్నిర్మాణ ఉద్యమం (బి. ఆర్. ఆర్. ఎం.)కి సంబంధించిన గ్రామీణ అభివృద్ధి కార్యకలాపాలను తిలకించారు.

ఫిలిప్పీన్స్ ప్రజలకు, భారత ప్రజలకూ మధ్య చాలా సమాన లక్షణాలు ఉన్నవని ఆయన పేర్కొన్నారు.

ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్, కొలంబియా, నేపాలలోని గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పెద్ద పెద్ద కార్యక్రమాలను చూచి ఉన్నమీరట ఇక్కడ విజలాపురం ప్రాంతంలో భారతీయ గ్రామీణ పునర్నిర్మాణ ఉద్యమం (బి ఆర్ ఆర్ ఎం) ద్వారా ప్రజలు యిట్టి కార్యకలాపాలలో పాల్గొంటున్న తీరు తమకు ప్రశంసనీయంగా తోచిందని డాక్టర్ ఫ్లెవియర్ పేర్కొన్నారు.

స్థానికులు మానవసంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి దోహదం చేసే విజయమైన సంస్థ అనిపించుకొంటుంది. అని డాక్టర్ ఫ్లెవియర్ వ్యక్తం చేశారు. ఆయన ఫిలిప్పీన్స్‌లో వైద్య వృత్తిలోఉంటున్న డాక్టరు.

డాక్టర్ జేమ్స్‌పిన్‌కుసంబంధించిన "మానవ పునర్నిర్మాణ" తత్వాన్నిభారతీయ ఉద్యమం అనుసరిస్తున్నదని బి ఆర్ ఆర్ ఎం. అధ్యక్షులు డాక్టర్ జి. ఎస్. రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యకలాపాలు ఉత్తర భారతానికి కూడా వ్యాపింపచేయాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.

గ్రామాల భారతం అంతా వర్తింపచేయాలి అంటే, ఒక అధ్యక్షుడుంటే కార్యక్రమాలు కాదు. ఒక అధ్యక్షుడు కాదు, అనేక అధ్యక్షులు కావాలనీ వారు ఒక్కొక్కరు అయిదేసి గృహాలను చేపట్టవచ్చునని ఈ లక్ష్యం సాధించటంలో వివిధ స్వచ్ఛంద సంస్థలు తోడ్పడాలనీ ఆయన కోరారు.

ఏలూరు మున్సిపల్ వార్డులకు నామినేషన్లు

ఏలూరు, మే 27 : ఇక్కడ 14, 22 వార్డులకు ఉపఎన్నికలు జూన్ 17న జరుగనున్న సందర్భంగా నామినేషన్లు దాఖలు అయాయి.

14వ వార్డుకు సర్వశ్రీ రంభా వెంకటప్పయ్య, నాగలూరి నాగేశ్వరరావు, మామిళ్ళ క్రిష్ణారావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, ఎస్. వి. సత్యనారాయణ (గిరి డాక్టరు) అప్పికట్ల సూర్యనారాయణ, కూచిభోట్ల వెంకటరామశాస్త్రి, మేండూరి శ్రీరాం చంద్రమూర్తి, పుజ్జి దుర్గారావు, నడ్డాది వెంకట్రావు నామినేషన్లు దాఖలు చేశారు.

22వ వార్డుకు శ్రీయుతులు కొండపల్లి చిన్నారావు, కోట్ల జోసెఫ్, జేతవూడి కరుణ కుమార్, బోరోతు క్రిష్ణమూర్తి, ధాత్రి తులసి, ఆనందరావు, రహీంఖాన్, ముప్పే సత్యనారాయణ, షేక్ మవులానా, శ్రీమతి పిరిగిపిడి సరస్వతి నామినేషన్లు వేశారు.

దారిదొంగల అరెస్టు

పత్తుపల్లి, మే 27 : ఇక్కడికి సమీపంలో దారి కాసి దొంగతనాలు చేసే కొంత మందిని పత్తుపల్లి పోలీసులు వాకబుచ్యంగా పట్టుకున్నట్లు తెలిసింది. దారిని వెళ్లే బాటసారులను అడ్డగించి వారి వద్ద ఉన్న పైసలు, నగదు దోచుకుంటున్న వ్యక్తులను పోలీసులు కస్టడీలోకి తీసుకోవటం జరిగింది.

భారతీ హిందీ విద్యాలయ సభ సమావేశం

మచిలీపట్నం, మే 27 : స్థానిక వివేకానంద మందిరంలో శ్రీ సి. ఎల్. నరసయ్య అధ్యక్షతన భారతీ హిందీ ముఖ్య విద్యాలయ సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా డా. బి. ధన్వంతరి ఆచార్య పాల్గొన్నారు. మచిలీపట్నం లేడీ యాంప్తిల్ గవర్నమెంటు జూనియర్ కాలేజి నుండి గవర్నమెంటు డిగ్రీ కాలేజి (స్త్రీలు) నిడదవోలుకు హిందీ ఉపన్యాసకురాలుగా బదిలీ అయిన కుమారి వి. సావిత్రికి వీడ్కోలు చెప్పారు.

హిందీ విద్యాలయ కార్యదర్శి శ్రీ చలమలపెట్టి శేషగిరిరావు విద్యాలయ వివేదికనభకు సమర్పించారు. డా. ఆచార్య భారతీ హిందీ ముఖ్య విద్యాలయం వంటి భాషా, సాహిత్య సాంస్కృతిక సంస్థలకు స్థానిక ప్రజలు అన్ని విధాల సహకరించదగునని, తాముకూడా తగు విధంగా సహకరించాలనని పామీనిచ్చారు.

కావలిలో ఉపాధ్యాయ శిక్షణా తరగతులు

కావలి,మే 27: పెన్నుప్పాసుకావాల్సవలతో చాలామంది ఎలిమెంటరిస్కూళ్ల ఉపాధ్యాయులు చాలామంది, కావలి ఏ.బి.ఎం. జూనియర్ కళాశాలలోను, కావలి జిల్లా పరిషత్తుఉన్నత పాటశాలలోనూ ఏర్పాటు చేసిన జ్ఞాణా తరగతులకు హాజరుపోతున్నారని తెలుస్తోంది.

ఈ ప్రవేశ పరీక్షలకు సిలబస్ ఎస్. సి. ఈ.ఆర్. టి. వారు తయారు చేశారట. సోషల్ స్టడీస్ లెక్కలు మొదలైన అయిదు సబ్జెక్టులలో ఒక్కరోజు మాత్రం అంటే జూన్ 17న కాలేలు నిర్వహించబడుతుందట.

బాధాకరం

అర్యా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో నామ మాత్రపు ప్రతిపక్షాలైన ఉభయ కమ్యూనిస్టులు, భారతీయ జనతాపార్టీలవారు 1983 ఎన్నికల సందర్భములో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన శ్రీ నందమూరి తారక రామారావు చేతిలో పొందిన కృంగతింగమును ఇంత తొందరలో విస్మరించగలవని ఎవరూ అనుకోలేదు పీట్ల సర్దుబాట్ల కొరకు ప్రయత్నించి వివలురైన సంగతి ఆంధ్ర ప్రజలకు మాత్రం గుర్తుంది. ఇలాటి పార్టీలను నమ్ముకుంటే తుక్కుతోకను పట్టుకొని గోదావరి ఈదితే పొందే ఫలితమే రాగలదు. కేంద్ర ప్రభుత్వము మీది వ్యతిరేకతతో రాష్ట్రంలో గత 16 మాసములుగా జరుగుతున్న అవకతవకలను సమర్థిస్తూ, ముఖ్యమంత్రిని కీర్తిస్తూ, సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చి ఉపఎన్నికలలో ఉత్సాహంగా పాల్గొన్న ముఖ్యముగా సమర్థుడైన వెంకయ్య నాయుడు లాంటి రెజిసేటరు ఇంతగా దిగజారి రాజకీయ దివాళాకోరు తనాన్ని ప్రదర్శించడం నాలోటి అభిమానులకు చాలా బాధాకరంగా ఉన్నది. పోని ఇలాంటి వారి బాకాల ప్రభావంతో కాంగ్రెసేతర ప్రతిపక్షాలను మంత్రివర్గంలో చేర్చుకొంటాడేమోనని కలలు గంటే రామారావు చేతిలో మరోసారి ఓటమి తథ్యం. కాంగ్రెసేతర ప్రతిపక్షాల సహకారంతో ప్రధానమంత్రి పదవి నలంకరించాలనే ఒకప్రాంతీయపార్టీ అధినేతయైన రామారావు దురాశతో ఎక్కినరైలు ఏ జాతీయ స్టేషన్ స్టేషన్‌లోనేఎప్పటికీ లైన్ క్లియర్ లేక ఆగిపోతుంది. తస్మాత్ జాగ్రత్త!

విన్నకోట సత్యనారాయణ, గణపేశ్వరము, దివి, (కృష్ణా) 521 281

కాపీలు

అర్యా నేను సరసరావు పేటలో మూడు సంవత్సరములు ఉద్యోగమును చేసితిని. ఈ నెల 9న మీరు సరసరావు పేటలో పెద్దగా కాపీలు అని ప్రచురించిన వార్త అనేక లక్షల మందిలో సంచలనము కలిగించినది. కాపీ నేను మాత్రము ఆశ్చర్యపడలేదు కారణము ఆ రామవమ్మ కళాశాలలో అది మామూలే! ఐతే ఈ సందర్భములో నేను యిద్దరు వ్యక్తులను అభినందించుట నా కనీస ధర్మముగా నెంచుచున్నాను. మొదటి వ్యక్తి ఈ వాటికైనా నిజాన్ని ధైర్యంగా విలేఖరులకు తెలియపరిచిన పరీక్షల పరిశీలకులు శ్రీ పాండురంగారావు రెండవ వ్యక్తి: పత్రికలం ప్రాతినిధికి పైనేనెట్టుకొని వస్తున్న గూండాలాంటి వార్ని పైతం లెక్కచేయక అవార్తను యదాతథంగా పంపిన మీ విలేఖరి.

ఇకనైనా మన విద్యా మంత్రిగారు దిగజారుతున్న విద్యా విధానాన్ని అరికట్టకపోతే విద్యార్థిలోకం హర్షించదు. ముఖ్యమంత్రి కూడా ఈ విషయంలో చొరవతీసుకుని కష్టపడి పరీక్షలు వ్రాసే విద్యార్థులకు న్యాయం చేకూర్చవలసిందిగా కోరుచున్నాను.

కంతేరు యలమందారెడ్డి, ఏటుకూరు (గుంటూరు)

దినఫలం

28-5-1984 సోమవారం శకః సం: 1906- జ్యేష్ఠ

* మేషం : రాజకీయ రంగాన కొందరకు సదవకాశాలు లభించగలవు. వ్యాపారం అనుకూలదాయకం. మీఆలోచనలు ఫలించి దాన్ని చేకూర్చుతాయి. శ్రమించుటవసరం.
* వృషభం : ఒకా నొక విషయంలో మీ ప్రతిభరాణించబడుతుంది. మీ జీవితాశయం నెరవేరే మార్గమున్నది. వృత్తియందు అభివృద్ధి సాధింపనున్నారు. ధనాదాయం ఉన్నది.
* మిదునం : గృహవ్యవహారాలందు మేలు చేకూర మన్నది. రాజకీయంగా కొందరకు మేలున్నది. నూతనాంశాలు గ్రహించగలరు. అనువైన దినం.
* కర్కాటకం: మిత్రులను కలిసి కొంటారు. వారి వలన అనేక విలువైన కార్యాలు నిక్షేపంగా నెరవేరుతాయి. మీకు పోటీ అధికముకానున్నది.
* సింహం : ధనాదాయమున్నది. అన్నిరంగాలలో మేలు చేకూరనున్నది. విశిష్టమైన వస్తువులు కొనుగోలు చేయగలుగుదురు.
* కన్య : అధికారుల ఆదరణలభించగలదు. రాజకీయంగా కీర్తి చేకూరగలదు. పోయిన వస్తువులు మరల సమకూర్చుకోగలుగుతారు.
* తుల : ఆదాయమున్నది. అవసరాలకు ధనం చిక్కే అవకాశమున్నది. ఉల్లాస ప్రయాణానికి కొందరు సన్నాహాలతో ప్రారంభించగలరు.
* వృశ్చికం : ధనలబ్ధి, ఉద్యోగమందు అభివృద్ధి, కళారంగంలో మేలు. ఆదాయమందు అభివృద్ధి చేకూరగలదినం.
* ధనుస్సు : న్యాయంగా ఒకానొక కుటుంబ వ్యవహారం పరిష్కరింప బడుటతో అపరిమితానందం పొందనున్నారు. ఉద్యోగంలో మేలున్నది.
* మకరం : అధికార వర్గీయులవలన ఉపకారం జరుగనున్నది. రాజకీయంగా మేలున్నది. కళారంగంలో పేరుప్రతిష్ఠలు సంపాదించగలరు.
* కుంభం : కుటుంబానందం. అధికాదాయం. వ్యాపార విస్తరణయందుఅనుకూలం. విరోధి వర్గీయుల లొంగు బాటును గమనించగలదినం.
* మీనం : వృత్తియందు పెంపు, అధికారరీత్యా మేలు, వ్యాపారంగాన నూతనానుభవం కనిపించ గలదినం. రకరకాల విధాన ఆదరణలభించగలదినం.

—విద్వాన్ కోట సత్యరంగయ్య

శ్రీకాకుళం 7వ తరగతి పరీక్షలలో 87 శాతం ఉత్తీర్ణత

శ్రీకాకుళం, మే 27: 1984 ఏప్రిల్‌లో 7 వ తరగతి విద్యార్థులకు జరిగిన శ్రీకాకుళం జిల్లా ఉమ్మడి పరీక్షలలో 87 శాతం మంది రెగులర్ విద్యార్థులు కృతార్థులైనారని విన్న ఒక ప్రకటనలో ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ బి. వెంకటేశ్వరరావు తెలియజేశారు.

546 మార్కులకు పచ్చిపల బలివాడ సురేష్ కుమార్ జిల్లాలో ప్రథమస్థానంలో కృతార్థులైనట్లు తెలియచేశారు. పరీక్షలలో 22 పైచిలుకు 82 అధ్యర్ ప్రమాణపరీ పాటశాలలు, మామూలు శాతం విజయం సాధించగా 15619 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరైనారు. 13 మంది కృతార్థులైనారు. 268 మంది ప్రమాణపరీ విద్యార్థులలో 7 మంది అందగా 54 శాతం కృతార్థులైనారు. (క)

అలంకార ప్రాయమైన చల్లనినీరు బోర్డుల

ఇచ్చాపురం, మే 27 : పలాసా రైల్వే స్టేషనులో "చల్లనినీరు" బోర

అధికార్లపై అలూరి అలుక

పాలూరు, మే 27 : ఇక్కడ జిల్లా తుఫాను సహాయక కమిటీ సమావేశం జరిగింది. అయితే అధికారుల జిల్లా వరద సహాయక కమిటీ సమావేశమని, మంత్రి శ్రీ హరిరామజోగయ్య పోజరవుతున్నారని, అందుకు శాసనసభ్యులకు, శాసనమండలి సభ్యులకు అధికార్లు తెలియ జేశారు. అయితే ఇది వరదసహాయక కమిటీసమావేశం కాదని, తుఫాను సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఏర్పాటు చేయబడిన అధికార్ల సమావేశం అని తెలియు గానే, మంత్రి రావడం మానుకున్నారు. అయితే ఈ విషయం సభ్యులకు తెలియజేయకపోవడంతో పలువురు సమితి అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు ఈ సమావేశానికి వచ్చారు.

సీనియర్ నాయకుడు, ఎం. ఎల్. సి. శ్రీ అలూరి బాపిరెడ్డి, ఈ సమావేశంలో మాట్లాడుతూ, మంత్రి రావడం లేదని, ముందుగా ఎందుకు తెలియచేయలేదని, సైక్లోన్ సమావేశమైతే, ఫ్లడ్‌రిలీఫ్ కమిటీ సమావేశం అని ఎందుకు తెలియచేశారని, అడుసరంగా ఈ ఎండలో రప్పించినందుకు శ్రీ బాపిరెడ్డి అధికార్లపై ఆగ్రహావేశాలు వెలిబుచ్చారు. అదేవిధంగా పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడారు.

చివరికి జిల్లాకలెక్టరు (శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ జరిగిన పొరపాటుకు క్షమాపణ చెప్పుకుంటూ తుఫాను కమిటీలో (శ్రీ బాపిరెడ్డి కూడా సభ్యులే కనుక ఆహ్వానించడం జరిగిందన్నారు. తర్వాత ఆ సమావేశం వరద సహాయక కమిటీ సమావేశంగా మారింది.

జిల్లాకలెక్టరు (శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ, గత ఏడాది వరదల వల్ల జరిగిన నష్టాన్ని పూరించేందుకు, ప్రభుత్వం విడుదల చేసిన నిధులు వెచ్చించడంలో అధికార్లు వైఫల్యత వల్ల లోపభూయిష్ట నెలకొన్నదని తెలియచ్చారు.

నిడదవోలు డివిజన్‌లో మరమ్మతు నిమిత్తం మూడు కోట్ల రూపాయలు కేటాయించబడగా, రు. 1.45 లక్షలు మాత్రమే ఇంత వరకు ఖర్చు కావడం, అదేవిధముగా పంచాయితీరాజుకు ఇచ్చిన నిధులలో కేవలం 33 శాతం మాత్రమే వ్యయం చేయడం రిజిగిందన్నారు.

వారం రోజుల్లో మరో రు. 45 లక్షలు ఖర్చు చేస్తామని నిడదవోలు గోదావరి కాలువల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ రామేశ్వరరావు ఈ సమావేశంలో చెప్పినపుడు టీడీపీ ఎం.ఎల్.సి. శ్రీ డి.శ్రీనివాసరాజు ఆశ్చర్యం వెలిబుచ్చుతున్నారో ప్రక్కన 22వ తేదీన కాలువలకు నీరు వదులుతున్నామనీ ఎలాచేస్తారని, ఆ సొమ్ము ఏలా ఖర్చు పెడ్తారని ప్రశ్నించారు.

అంతేగాక కాలువలకు నీరు 22వ తేదీన వదులుతుంటే, డ్రయిన్లు మరమ్మతుకు 18వ తేదీన 52 లక్షలు సొమ్ము కేటాయించడంలో ఆపరిత్యం ఏమిటి? అని ప్రశ్నిస్తూ, ప్రభుత్వ సొమ్ము అంతా ఇలా నీటిపాలు చేస్తే, ప్రజా ప్రతినిధులు చూస్తూ కూర్చోలేరు అని హెచ్చరించారు. (ఏ)

'నేటి సమాజం సాహిత్య సందేశం'

గుడివాడ, మే 27 : మోటారులోదర్శి సాంస్కృతిక సమాఖ్య "నేటి సమాజం సాహిత్య సందేశం" అను అంశంపై సాహిత్య సభ జరిగింది. ఆ సభకు కృష్ణా జిల్లా కలెక్టరు శ్రీ జె. హరినారాయణ అధ్యక్షత వహించారు.

సమాఖ్య అధ్యక్షులు డా. జె. లింగేశ్వర రావు స్వాగతం పలుకుతూ నేటి సమాజంలో భారతీయ సాంస్కృతి మహోన్నతమైనదని తెలుగువారి సంస్కృతికి భారతదేశంలో ప్రత్యేకమైన స్థానమున్నదని రామాయణం, భారతం, భాగవతం తెలుగు రచయితలకు మూలములని ఉపన్యసించారు.

సభను ప్రారంభిస్తూ శ్రీ జి. వి. చలపతిరావు సమాజానికి, సాహిత్యానికి గల సంబంధాన్ని వివరిస్తూ, సాహిత్య ఆదర్శాలను, సమీక్షించారు. శ్రీ మాతలపాటి రఘువరావు నేటి సమాజానికి రచయితల బాధ్యతలను ప్రస్తావిస్తూ నన్నయ మొదలు నేటిదాకా వచ్చిన కవులు మన సంస్కృతికి వికాసానికి చేయుసేవలన్నీ తీరును వివరించారు. శ్రీ బి. సరిసింహారావు బాలల సాహిత్య ప్రాముఖ్యాన్ని గురించి వివరించారు.

శ్రీ హరినారాయణ కార్యక్రమాన్ని సమీక్షిస్తూ, సమాఖ్యవారి గ్రామ స్థాయిలో జరుగుతున్న సాహిత్య సభా కార్యక్రమాలను అభినందించారు.

శ్రీ వి. డి. ప్రసాదరావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. (క)

———:o:———

సలుగురు పిల్లల తల్లి ఆత్మహత్య

రేపెల్లె, మే 27 : రేపెల్లె తాలూకాఆఫీసు ఆటెండరు భార్య చావలి సీతారామమ్మ (25) సలుగురు పిల్లలతల్లి 21వ తేదీన కాలిన గాయాలతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి అవరణలో మరణించింది. ఆమె తనభర్త రెండవ వివాహం చేసుకొన్నాడని, తనభర్తను సంపాన సుఖం తనకుకూడా కల్పించమనికోరగా తిరస్కరించి వందున జీవితంపై విరక్తి కలిగి నిప్పంటించుకున్నట్లు తెలిసి పట్టుపోలీసు వారు తెలియ జేశారు. ఈనెలలో రెండవ ఆత్మహత్య ఇది. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు. (క)

—— : o : ——

లారీ క్రిందపడి బాలుని మృతి

పాలకొల్లు, మే 27 : పాలకొల్లులో పెద్ద పోస్టాఫీసు వీధిలో ట్రాన్సుపోర్టు లారీ (మూడుగలో ఇంట వద్దనుండి వస్తున్న ఎస్. కిషోర్ (12) అనే బాలుడు లారీక్రింద పడి మరణించాడు. ట్రాన్సుపోర్టు డ్రైవర్ శ్రీ ప్రసాద్‌ను పశ్చిమ పూర్ కోర్టుకి రిమాండుకు పంపించామని పాలకొల్లు టవున్ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. కృష్ణమూర్తి తెలియ చేశారు. (క).

—— : o : ——

ఉద్యోగుల వసతి గృహం

ఏలూరు, మే 27 : ఏలూరు పట్టణంలో ఉద్యోగులు కొరకు ఉద్యోగినుల వసతిగృహం ఆశోకనగర్ రాణిగారి మేడపద్ద ప్రారంభించబడిందని వసతి గృహం మేనేజింగ్ కమిటీ వి. ఎస్. పార్వతి వో ప్రకటనలో తెలియ చేశారు.

ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, బ్యాంకులు, ఇతర ప్రవేటు యాజమాన్యంలో పని చేయుచున్న ఉద్యోగినులు యీ సౌకర్యమును వినియోగించుకోవలసిందిగా స్త్రీ శిశుసంక్షేమ శాఖాధికారిణి తెలియచేశారు. (ఏ)

ఇచ్ఛాపురం పంచాయతీకి 2.5 లక్షల గ్రాంటు

ఇచ్ఛాపురం, మే 27 : ఇచ్ఛాపురం మేజరు పంచాయితీ భవనం మరమత్తులకు తుఫాన్ నిధుల నుండి క్రింద రాష్ట్ర ప్రభుత్వం నుండి రు. 50 వేల గ్రాంటు లభించింది. తరువాత రోడ్లు వేయుటానికి రు. 2 లక్షల గ్రాంటు మంజూరయింది. రాష్ట్రంలోని ప్రతి మేజరు పంచాయితీకి ఇదే విధంగా రు. 2లక్షల గ్రాంటు లభించింది.

ప్రభుత్వ గ్రాంటుతో గోర్జివీధి, రథం వీధి, హాస్పిటల్ రోడ్డులకు సిమెంటురోడ్డు వేయుటానికి పంచాయితీ తీర్మానించినట్టు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ పెట్ల లింగమూర్తి తెలిపారు. త్వరలో పంచాయితీ వ్యయంతో రోడ్డు మరమత్తులు చేపట్టినట్టు అయిన తెలిపారు. (క)

పశ్చిమ జర్మనీలో యిప్పుడు మట్టి మిద్దెల నిర్మాణంమీద మోజు పెరిగింది. ఆరోగ్యానికి మట్టి యిండ్లు మంచివంటూ జర్మనీలో వీటిని కడుతున్నారు యిటీవల. బొమ్మలో జర్మన్ కూలీల గృహనిర్మాణ కౌశలం చూడవచ్చును.

తీరప్రాంతాలకు సంచార వైద్య శకటాలు

పెక్కలి, మే 27 : సరైన రహదారి సౌకర్యములు లేక జిల్లాలోని తీర ప్రాంతాలకు వైద్య సదుపాయాలు అంద చేయలేక పోతున్నామని, దానిని దృష్టిలో పెట్టుకొని ఆయా ప్రాంతాలకు అన్ని హంగులతో సంచార వైద్య శకటాన్ని పంపి ఆలోచనను తీర్చగలమని శ్రీకాకుళం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. జనార్దనరావు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో డాక్టర్లు ఎ. ఎస్. ఎం.లకొరత హెచ్చుగా వున్నదని, ఎ. ఎస్. ఎం.లయ్యాటీలు కూడా కొవి చోట్ల డాక్టరులే నిర్వహిస్తున్నారని ఇటీవల ఎ. ఎస్. ఎం. ఉద్యోగాలకు కాంటర్‌ప్యూ చేయగా కావలసిన అభ్యర్థులు హాజరు కాలేదని ఆయన తెలిపారు. జిల్లాకో పెద్దమ్మాది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రెండుపందల యాభయిలు ఆరు సబ్‌సెంటర్లు కలవని లోగడ కంటే ఇపుడు వైద్య ఆరోగ్య పథకాలు అముకున్న ప్రకారం అమలు జరుగుతున్నవని తెలిపారు. జీరో పాయింట్ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినదని ఇరవై కి.మీ. దూరం దాటుకుండా ప్రజలకు ఉచిత వైద్య సదుపాయం చేయటం మొదట ప్రయత్నమని ఇది అమలులోకివచ్చిన వెంటనే 10 కి.మీ పరిధిలో పైలట్‌పథకం ద్వారా వైద్య సౌకర్యం అంద జేస్తారనియన వివరించారు. కుటుంబ సంక్షేమ పథకాలు అమలుకు ఈ జిల్లా అత్యంత ప్రధాన్యత పని చేస్తోందని అది విజయవంతం కావడానికి అధికారులు, అనధికారులు, సేవా సంస్థలు సహకరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. (క)

రాయలసీమ అఖిలపక్ష కమిటీ రిలే నిరాహార దీక్ష

చిత్తూరు, మే 27 : రాయల సీమఅఖిలపక్ష కమిటీ రిలే నిరాహారదీక్షల రెండవరోజు విజయవంతంగా ఈనెల 23న పూర్తిచేసింది. దీనికి నగరి సమితి అధ్యక్షులు శ్రీ దొరస్వామి నాయుకత్వం వహించారు. శ్రీ యం.వి.మైసూర రెడ్డి ప్రారంభించారు. పుంగనూరు ఎం. ఎల్. ఏ. శ్రీ బగ్గిడి గోపాల్ శిబిరాన్ని సందర్శించారు. నగిరి, గంగాధర నెల్లూరు నర్సరచేలు పట్టణంలోని మరి కొందరు ప్రముఖులు మొత్తం 40 మంది తంతిలే నిరాహార దీక్షలలో పాల్గొన్నారు. రాయల సీమలోని 4 జిల్లాల్లో ప్రతి రోజు సుమారు 200 మంది రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని, శ్రీ మైసూరరెడ్డి ఇక్కడ ఒక పత్రికాసమావేశంలో పేర్కొన్నారు. ఈనెల 30వ తేదీన రాయల సీమ జిల్లా కేంద్రాలన్నింటిలోనూ బంద్ నిర్వహించాలని కమిటీ నిర్ణయించినదని శ్రీ రెడ్డి అన్నారు. (క)

'అధికారుల వాగ్దానాలు లక్ష్యపెట్టని రక్షిత నీటి పథకాలు'

పెక్కలి, మే 27 : రక్షిత నీటిపథకం పూర్తిగా విఫలమైందని అధికారులు వాగ్దానాల మేరకు అదిని చేయుక ప్రజలమీద పెడుతోందని పెక్కలి తాలూకా పెంకిట్లలో నీరు సరఫరా చేయుటకు రెండు గ్రామాలకే పరిమిత మైందని, పంతి బొమ్మాళి, దండుగోపాల పురం, పడ్డితాండ్ర పెట్ల తాండ్ర, నౌపడ, పాత పెక్కలి ముప్పుగు గ్రామాలలో మంచి నీటి ఎద్దడి చాలా తీవ్రంగా వుందని పెక్కలి పంచాయితీలో మంచినీటి బావులు అతి స్వల్పంగా ఉన్నవని అర్థ రాత్రినుండి మహిళలు పడి గావులు కాస్తున్నా బిందెడు మంచినీళ్ళు దొరకక అవస్థలు పడుతున్నారని ఇటీవల బోరింగు బావులు కొన్నిచోట్ల త్రవ్వి సమా అవి పూర్తిగాపనిచేయుటకు యత్నతీసుకో లేదని, పెక్కలి తాలూకా, రైతు సంఘాలకులు (శ్రీ ఆర్. వర్మనాథరావు తన ఆవేదన తెలియ జేశారు. (క).

మాచర్ల తాలూకా బలహీన వర్గాల సౌకర్యాలకై విజ్ఞప్తి

మాచర్ల, మే 27 : మాచర్ల తాలూకాలోని నుగాలీలు, హరిజనులు, యుతరాను, గాడ తదితర బలహీన వర్గాల వారికి నాగార్జున సాగర్ నిర్మాణం సమయంలో 9తండాలను పారెమ్మ భూమి నుండి విడగొట్టి వీరికి ఇచ్చారు. తండాలకు 1966 లో వేసిన రోడ్డుకి మినహా ఎలాంటి సౌకర్యం లేక బాధ పడుతున్నారని గుంటూరు జిల్లా బి. జె. పి. మాజీ అధ్యక్షులు శ్రీ కర్నూపు కోటయ్య తెలిపారు.

వీరికి కనీస వసతులు త్రాగునీరు రహదారులు శూన్యం. 1980 లో వీరు గొర్రెలు, మేకల ఋణాల కొరకు దరఖాస్తులు పెట్టుకున్నారు. కాని దాదాపు 4గురు బి. డి. వో. లు మారినప్పటికీ ఇంతవరకు వారికి ఋణాలు మంజూరు చేయకుండా బాధిస్తున్నారని కోటయ్య అన్నారు.

ఈ సంవత్సరం మార్చిలో అచ్చంబావి, అచ్చుమ్మకుంట, రేగుల వరం వారికి ఋణాలు మంజూరు అయినప్పటికీ సమితి వారు కాని, బ్యాంకువారు కాని ఇంతవరకు వారికి ఋణం అంద చేయలేదని, ఇటీవల తండాలను బిల్లు జాయింట్ కలెక్టర్ సందర్శించి నపుడు ఈ తండావాసులు ఆయనకు ఈ సంగతులను వివరించారని, ఆయన వెంటనే ఋణాలు అందేటట్లు పోమా ఇచ్చారని, అంతవప్పటికి ఇంత వరకు వారికి ఋణాలు ఇవ్వలేదని తెలిపారు.

తక్షణమే ఈ తండాలలో నీటి వసతి, విద్యా సౌకర్యం, రహదారులు తదితర కనీస కార్యాలు ఏర్పరచాలని, మంజూరు అయినఋణాలు వెంటనే ఇవ్వాలని, శ్రీ కోటయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. (క)

శ్రీకాకుళం మున్సిపల్ కమిటీలకు ఏకగ్రీవ ఎన్నిక

శ్రీకాకుళం, మే 27: శ్రీకాకుళం మున్సిపాలిటీలో ఈ 22 వ తేదీన వివిధ కమిటీలకు ఎన్నికలు జరిగాయి. మున్సిపల్ చైర్మన్ శ్రీ పి. వి. నరసింహం అధ్యక్షత వహించారు. మామూలుగా ఈ ఎన్నికల్లో పోటీ లుండేవి. ఈసారి ఏకగ్రీవంగా జరిగాయి. పాలకవర్గము, ప్రతిపక్ష వర్గాల మధ్య 5:3 నిష్పత్తిలో అధికారాల పంపిణీ జరిగింది.

విద్యా సమితికి శ్రీయుతులు మాటూరు కృష్ణారావు (వైస్ చైర్మన్: డి. సీహెచ్. సత్యనారాయణ రాజు, ఎ?. అప్పయ్య, ఎన్నికయినారు. ఎ. పి. బి. సి కమిటీకి శ్రీయుతులు ఎన్. ఎస్. రాఘవన్ ప్రసన్న, పి. నీలాద్రి రావు, పి. చిన్నరాజు ఎన్నికయినారు.

నీటి సరఫరా మురుగు పారుదల కమిటీకి శ్రీమతి ఎం. వి. పద్మావతి, శ్రీ ఎం. హనుమజ్జరు, శ్రీ ఎం. శంకరరావు ఎన్నికయినారు. ఆరోగ్య పారిశుద్ధ్య కమిటీకి శ్రీయుతులు టి. తాతారావు, బి. శివప్రసాద్, ఎం. హరగోపాల్ ఎన్నికయినారు. కాంట్రాక్టుల కమిటీకి బి. లక్ష్మీ, ఇప్పిలి వెంకటరావు, కె. సూర్యనారాయణ, పి. కాంచయ్య ఎన్నికయినారు.

పేనల్ కమిటీకి బి. ఎస్. శాస్త్రి, డా. ఎల్. సూర్యలింగం, జి. కాళీ ప్రసాదరావు, కె. ఎర్రయ్య, ఎం. రాములు, కె. విశ్వనాథం, ఎం. నరసయ్య, ఎన్నికయినారు. హెడ్ మాస్టర్ల కమిటీకి శ్రీయుతులు జి. అప్పలసూర్యనారాయణ, కె. కృష్ణారావు, బి. తమ్మారెడ్డి, జి. సింహాచలం, ఇప్పిలి సత్యనారాయణ, ఎస్. విశ్వనాథం, ఎం. సూర్య నారాయణ ఎన్నికయినారు. అన్ని కమిటీలకు శ్రీ ఎ. వి. నరసింహం అధ్యక్షులుగా ఉంటారు. (క)

తిరుమల సత్రాలలో నీటి కరువు

తిరుమల, మే 27: 10 రోజులుగా తిరుమల సత్రాలు, బాలాజీ నగర్ ప్రదేశాల్లో నీరు సరిగారాక యాత్రికులు చాలా ఇబ్బంది పడు తున్నారు. సత్వర చర్యలు తీసుకొనవలసిందిగా అధికార్లను కోరుతున్నారు. (క)

వివాహం

విజయవాడ, మే 27: కార్పొరేటర్ శ్రీ మహ్మద్ నూరుల్లా కుమార్తె ఆయేషా సైకిందాబాదు కుమారుడు మహ్మద్ తాజుద్దీన్‌కి గురువారం ఉదయం ఇక్కడ వివాహం జరిగింది.

ఆకలి వెయ్యకపోతే .... అది జబ్బేనా ?

తక్కువ ఆహారం మాత్రమే తింటూ పూర్తి ఆహారాన్ని బుద్ధిపూర్వకంగా తినలేక పోవడాన్ని తక్కువంచడాన్ని ఆకలిలేమిగా పేర్కొనవచ్చును. ఎంతోకొంత ఆహారాన్ని యీవ్యక్తులు తింటూవుంటారు. కొందరు పూర్తిగా తినడం మానివేసినా ఆశ్చర్యం లేదు. తత్కారణంగా చిక్కిపోవడం, రోగ నిరోధకశక్తి తగ్గడంతో శేలిక రక్తం జబ్బు వచ్చినా మరణించడం జరుగుతుంది.

ఆకలిలేమి హఠాత్తుగా కూలద్రోసే జబ్బు(ల) వలన దీర్ఘకాల వ్యాధులైనా క్షయ, లివరు గుండె, మూత్రపిండాల జబ్బులు, ఎడ్రినలుగ్రంధి, రక్తం మరియు మూలుగు సంబంధించిన జబ్బుల వలన వస్తుంది. అతితక్కువ గ్రందులకు సంబంధించిన 'ఎడిసన్ జబ్బు' మిక్సెడిమా (మందకొడి తనపుజబ్బు) మరియు 'సిమ్మండు' జబ్బులలో కూడ ఆకలి లేమి ఉంటుంది. అన్నవాహికలో తక్కువ ఆమ్లము మాత్రమే జనింపచేసే కడుపులోని క్యాన్సరు లేదా మొండిగామారిన కడుపులోని పొరల ఉద్రిక్త వాతావరణము మరియు పెర్నిషియస్ రక్తలేమి జబ్బులలో కూడా ఆకలిలేమి ఉంటుంది. మానసికమైన వ్యధ, భయం. సరాలు మెదడుకు సంబంధించిన ఎనోరెక్సియా నెర్వోజా విటమిన్ల నికాంప్లెక్సు లోపం, దైనందిక జీవితంలో చురుకుదనం లేకపోవడం, సకాలంలో భోజనం చేయకపోవడం, త్రాగుడు, భోజనానికి మద్య కాఫీ లేక టీ, పిండిపదార్థాలు తినడం ఆకలిలేమికి ముఖ్య కారణాలు.

ఆకలిలేమికి కారణం తెలుసుకోవడం, దాని చికిత్స క్లిష్టతరమే. తక్కువని వైద్యనిపుణుడుగాని యీపని చేయలేదు. ఒకోసారి అన్నవాహికలో ఆహారం సర్దరికి సంబంధించిన కారణంగా నిలువవుంది ఆకలి పడిపోతుంది. అందువలన ఆకలి లేమి కారణం కనుక్కోవడంలోనే మెళకువ చూపాలి. మందకొడిగా, మిసుగ్గా వీరసంగా వీరు ఉంటారు. నిరాశనిరసాత్తు. పైన పేర్కొన్న జబ్బు(లు) వుంటే దాని ఇతరలక్షణాలు తూడ కనుపిస్తాయి 'మిక్సెడిమా' జబ్బులో తిండిమానినా చిక్కరు. ఇతర కారణాలకు సంబందించిన జబ్బులలో తూకం తగ్గిపోయి, కళ్ళలోతుకు పోయివుంటాయి.

ఆకలి పుట్టించగల నోరూరించే పదార్థాలను తినాలి. చక్కని వ్యాయామము, గాలి వెలుతురు అవసరం. పొగత్రాగుడు, మద్యపానం ఆపాలి. స్వీట్సు యితర పిండి పదార్థాలు అకలిని దెబ్బతీస్తాయి. హైడ్రో క్లోరిక్ ఆమ్లము బహు తక్కువ శాతముది (తక్కువ గాఢత్వము) పెప్సినుతో కలిపి వైద్యులు వాడిస్తారు. తినేసోడా, టింక్చర్ జేన్సియను మరియు కిలుంబా లేక స్ట్రిక్నిన్ తగిన శాతపు మిశ్రమాన్ని భోజనానికి ముందు వాడాలి. సిప్రో హెప్టాడిన్ హైడ్రోక్లోరైడ్ 2.4 మి. గ్రా డోసులో రోజుకి మూడుసార్లు వాడాలి. పీరుదు నిలువజబ్బువాడు గ్లకోమా కంటి జబ్బువారు యీ మందు వాడరాదు) ఈ మందు కొద్దిమందిలో మగత, అయోమయావస్థ, విసుగు కొంతమందిలో కలిగిస్తుంది. బి_12 మరియు ఇతర అన్ని విటమిన్లు వాడాలి. కొందరు నిపుణులు సాదా ఇన్సులిను కొంత డోసులో భోజనానికి పది నిముషాలు ముందు ఇస్తారు. లేదా చక్కెరవ్యాధి విరోధపదార్థమాత్రలను తక్కువడోసులో వాడిస్తుమంచి ఫలితాలను సాధిస్తున్నారు ఏమైనప్పటికి యిది జాగ్రత్తగా వాడాల్సినవి, ఎక్కువ డోసు అయితే యిది రోగి ప్రాణాలను తీయగలవు ఈ మందు 3 వారాలు వాడితారు. శరీర నిర్మాణానికి దోహదం చేసే మందు అయిన 'నార్ ఇకంద్రోలాన్ 60 మి.గ్రా ప్రతి రోజు నోటి ద్వారా లేక 25 మి.గ్రా ఇంజక్షను ద్వారా వారానికి ఒకసారి తీసుకోవచ్చును.

చేతబడి కారణంగా ఆకలి పోయిందని విశ్వసించేవారు మానసిక వైద్యుణ్ని సంప్రదించాలి (చేతబడి ప్రపంచంలోడి న్నట్లు అవి పనిచేస్తున్నట్లు దాఖలాలులేవు) ఇల్లాలి అశ్రద్ధవలన వంట రుచిగా లేకపోయినా లేదా కొత్త పెళ్ళికూతుర్లు అనుభవంలేకరుచికరమైన వంటకం తయారు చేయలేకపోయినా వారి భర్తలకు కొంతకాలానికి ఆకలి మందగిస్తుంది ;

ఆకలిని పుట్టించే అద్భుతమైన పాయింట్లు అక్యుపంక్చర్‌లో యిప్పటికీ యింకా కనుగొనబడలేదు. కొంత వరకు ఆకలికి హోమియో స్టేసిస్ పాయింట్లు వాడటంవలన సుపయోగం ఉంటుంది. అవి ;

ఎల్ ఐ _ 11
యస్ టి _ 36
యస్ పి _ 6
పి వి _8

మరియు ఎల్_8 అనబడే పాయింట్లు.

డా॥ సంకాబత్తుల వెంకటరావు

చిల్లర కొరత ఇంకెన్నాళ్లు !

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 27 : చిల్లర నాణాలు, చిల్లర కరెన్సీ కొరత వలన దాదాపుగా అన్ని రంగాలలో ఉన్నవారు అనేక యిబ్బందులకు గురికావలసి వస్తోంది.

ఒక రూపాయి కాగితాలు దాదాపుగా అదృశ్యం అయిపోయారునని అనిపిస్తోంది. పొరపాటున చెదురుమదురుగా తగిలినా వాటిని ముట్టుకుంటేనే విరిగిపోయే స్థితిలో ఉండేవి ఎదురవుతున్నాయి. పెరుగుతున్న జీవన వ్యయంలో ఇక రూపాయి అవసరం లేదేమో అని కూడా అనిపిస్తోంది. రెండు రూపాయల తాగితాలు కూడా క్రొత్తవి వెలామణిలోనికి రాక పాతవి, మట్టికొట్టుకునిపోయినవి లభిస్తున్నాయి. ఇక చిల్లర నాణాల సంగతి చేరే చెప్పాల్సిన పనిలేదు. ఎక్కడ పోయినా చిల్లర ఇవ్వండి అంటారు. అసలు చిల్లర నాణాలు వెలామణిలో ఉంటే కదా చిల్లర ఇచ్చేది.

కేంద్ర ప్రభుత్వం బ్యాంకులు నీటి సంగతి ఎప్పటికి పట్టించుకొంటుందో మరి.

చిల్లరతో వ్యాపారాలు చేసే వారి పని ఈ పరిస్థితిలో జోరుగానే సాగుతున్నట్లు కనిపిస్తోంది.

'విద్యార్థులు సొంత పరిశ్రమలు స్థాపించాలి'

బాపట్ల, మే 27 : "విద్యార్థులు ప్రభుత్వోద్యోగాలకు ఎగబడకుండా సొంత పరిశ్రమలు స్థాపించి స్వయం ఉపాధి పథకం నడిపి యోగ పరచుకోవాలని, పరీక్షల అనంతరం కాలం వృధా చేయక పెద్ద పరిశ్రమికవాడ లనుచూసి కొంత అనుభవంలోకి తెచ్చుకోవాలని ఉద్యోగ, శిక్షణ ఉప అధికారి శ్రీ వై. వి. కుటుంబరావు ఇచట సంజయ్ మెమోరియల్ ఐ. టి. ఐ. వారి సభలో ప్రసంగిస్తూఅన్నారు.

సభకు సమితి అధ్యక్షులు శ్రీ డి. వి.సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ వ్యార్థపరసింహారావు, శ్రీ వక్కలగడ్డ నాగేశ్వరరావు సంస్థ ప్రగతిని కొనియాడారు. శ్రీ ఎం.రమేష్ బాబు మాట్లాడారు.

ఉత్తీర్ణులయిన విదారులకు శ్రీకుటుంబరావు సర్టిఫికేట్లు ఇచ్చారు.

అనంతరం ఎటిడి. రాజేంద్రప్రసాద్ మిమిక్రీ, శ్రీ ఎం. ఎ. జిన్నా మ్యూజిక్, ఈ సమస్యకు పరిష్కారమేది నాటిక, శ్రీమతి కృష్ణవేణి వీణాకచేరి జరిగింది.

కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వి. సుబ్బారాయుడునివేదికనలంకరించినందుననమర్పణచేశారు



కుమ్మరి పనివారికి బ్యాంకు సహాయం

రామచంద్రపురం, మే 27 : కపిలేశ్వరపురం సమితిలోనికూళ్ల శివారు నీలగిరిపేటలో జాతీయ గ్రామీణాభివృద్ధి పథకం క్రింద ఏర్పాటయిన "కుమ్మరి పనివారల సమవాయాన్ని" ఆంధ్రబ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజరులు శ్రీ ఇ. శివశంకరం (విశాఖపట్నం) శ్రీ కె. అప్పంరాజుగార్ల (కాకినాడ) జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజరు శ్రీ వి. వి. ప్రసాదరావు సందర్శించారు.

మొత్తం 84,800 రూపాయలతో ఏర్పాటయిన ఈ సముదాయానికి ఆంధ్రా బ్యాంకు పామర్రుశాఖ 37,868 రూ.ఆర్థిక సహాయం అంద జేసింది.

డి. ఆర్. డి. ఏ. 28,332 రూపాయలు సబ్సిడీగా అంద చేయగా, బి. సి. కార్పొరేషన్ రూ 16,800 మార్జిన్ మనీగా మంజూరు చేసింది.

గోదావరిగట్టు ప్రక్కనే కనీస సదుపాయాలు లేని ఈ మారుమూల గ్రామంలోని ఇరవై కుటుంబాలకు చెందిన కుమ్మరి పనివారలకు ఈ 'సమవాయం' వల్ల ఎంతో ప్రయోజనం చేకూరింది. రూ 4500 వ్యయంతో నిర్మించిన ఒక్కో షెడ్‌ను ఇద్దరి చొప్పున కేటాయించారు. వర్కింగ్ క్యాపిటల్‌గా రూ 2000 అంద చేశారు. షెడ్‌లు వేసుకోడానికి స్థలాన్ని కేటాయించి, పట్టాలు కూడ వీరికి అంద జేశారు.

వర్సరీలకు నరికివచ్చే మట్టి పీడతలను ప్రధానంగా తయారు చేసే 'కడియపు లంకకు' పడవల ద్వారా ఎగుమతి చేస్తున్నట్లు ఆ గ్రామస్థుడు శ్రీపిడదాప్పారావు వివరించారు.

రోడ్డు సదుపాయం లేక పోవడంతో, ముఖ్యంగా వర్షాకాలంలో ఎంతో ఇబ్బందిగా ఉందని, శ్రీ అప్పారావు తెలియజేసి సత్యవాడ నుండి నీలగిరిపేటకు పక్కా రోడ్డు వేయించాలని విజ్ఞప్తి చేశారు.

తమకు అన్ని విధాలా సహకరించిన బి.డి.వో. శ్రీ బి. ఆంజనేయులు, పరిశ్రమల విస్తరణాధికారి శ్రీ వెంకటేశ్వరరావు, ఆంధ్రా బ్యాంక్ పామర్రుశాఖ మేనేజరు శ్రీ వి.వి. ఎస్. నారాయణ ఇతర అధికారులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

బి. డి. వో. శ్రీ జి. ఆంజనేయులు మాంధుగా బ్యాంక్ అధికారులకు స్వాగతం పలికారు. వి. డి. వో. శ్రీ రమణులు చివరన కృతజ్ఞతలు తెలియ జేశారు. (కం)

తిరుమల సత్రాలలో నీటి కరువు

తిరుమల, మే 27: 10 రోజులుగా తిరుమల సత్రాలు, బాలాజీ నగర్ ప్రదేశాల్లో నీరు సరిగారాక యాత్రికులు చాలా ఇబ్బంది పడు తున్నారు. సత్వర చర్యలు తీసుకొనవలసిందిగా అధికార్లను కోరుతున్నారు. (క)

వివాహం

విజయవాడ, మే 27: కార్పొరేటర్ శ్రీ మహ్మద్ నూరుల్లా కుమార్తె ఆయేషా సైకిందాబాదు కుమారుడు మహ్మద్ తాజుద్దీన్‌కి గురువారం ఉదయం ఇక్కడ వివాహం జరిగింది.

యెల్లా సోదరుల గానవాద్య కచేరి

నూజివీడు, మే 27 : నూజివీడు అడవి ఆంజనేయాలయ ప్రాంగణంలోని త్యాగరాజ స్వామి సన్నిధిలో యీ నెల 20న జరిగిన గాత్ర సంగీత కచ్చేరిలో శ్రీ యల్లా వెంకటేశ్వరరావు కుమారుడు చిరంజీవి బాలమురళీ కృష్ణ గాత్రం పాడగా అతని సోదరుడు చిరంజీవి సోమశేఖర్ మృదంగం సహకారాన్నందించాడు.

భైరవి రాగంలో "ఉపచారము చేసేవారు" కృతిని మన్ముఖప్రియలో "మరి నోరే దిక్కైనరియ్యా" కృతిని విన్న సంగీత ప్రియులకు ఈ బాలుడు ఆచిర కాలంలోనే వున్నత స్థాయికి రాగలడనిపించింది. అవుత్సాహికుడై నప్పటికి పై రెండు కృతులలో చూపిన స్వర కల్పనం బాగా వుంది. తిల్లానాలో ఆ నాటి గాయనపటం ధం ముగిసింది. చివరగా మధ్యమావతి వంటిది యేదైనా కొంచెం ఆలాపించి ముగిస్తే ఇంకా బాగుండేది.

వాద విన్యాసంలో పై చిత్రాలు చూపడం, అంకుశగాను ప్రత్యేకంగా తయారైన "కుడి" గల మృదంగం వాడటం మొదలైన నాటిని లక్ష్మీ చిరంజీవి సోమశేఖర తమ తండ్రివాద్య విశేషాన్ని గుర్తుకుతెచ్చారు. ఇటివి "ఆని" వాద్యానికి యిరువై నిమిషాలు సమయం పట్టుమయింగా వినియోగింపబడినది. ఇతడు చూపిన అనుసరణ ఎంతో అనుభవం గల వాద్యాన్ని స్ఫురింప చేసింది. చిత్ర విచిత్ర నాద వాద్య విన్యాసాల నైపుణ్యాన్ని ఉత్పన్నం చేయుటకు తెచ్చుకోవటానికి ముందు, మామూలుగా అమలులోనున్న వాద్యంలో బాగా వున్నత స్థితిని పొందడం వాంచనీయం. ఆ